ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐ.ఏ.ఎస్ – శ్రీ బుడితి. రాజశేఖర్, ఐ.ఏ.ఎస్.(1992) – ప్రైవేటు వ్యవహారాల పై Ex- ఇండియా ఆర్జిత సెలవు మంజూరు - ఉత్తర్వులు – జారీ.

సాదారణ పరిపాలన (అతి గోపనీయం .ఏ) శాఖ

జీ.ఓ.ఆర్.టి సంఖ్య:1142 తేది:23.05.2019

పరిశీలించండి:

శ్రీ బుడితి. రాజశేఖర్, ఐ.ఏ.ఎస్.(1992), ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, వ్యవసాయం మరియు సహకార శాఖ, వారి లేఖ తేది:17.05.2019.

***

ఉత్తర్వులు :-

పై సూచికలో నివేదించిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, అఖిల భారత సర్వీసులు (సెలవు) నియమాలు, 1955, ప్రకారము, శ్రీ బుడితి రాజశేఖర్, ఐ.ఏ.ఎస్.(1992), ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, వ్యవసాయం మరియు సహకార శాఖ వారికి వ్యక్తిగత వ్యవహారాల పై యు.ఎస్.ఎ. వెళ్ళుటకు, 47 రోజుల Ex-ఇండియా ఆర్జిత సెలవును తేది.15.07.2019 నుండి తేది.30.08.2019 వరకు మంజూరు చేయడమైనది. మరియు తరువాతి కాలము నాటి సాధారణ సెలవులైన తేది.31.08.2019 మరియు 01.09.2019 నాడు వినియోగించు కొనుటకు గాను అనుమతించడమైనది. పై సెలవు కాలంలో సదరు అధికారి భారత దేశమును వదిలి వెళ్ళుటకు గాను అనుమతించడమైనది.

2. F.R.26 (b) (II) ప్రకారం, శ్రీ బుడితి రాజశేఖర్, ఐ.ఏ.ఎస్.(1992), ను ప్రస్తుత వేతనం నందు కొనసాగిస్తూ అతను సెలవులో వెళుతున్నారని ధృవీకరించబడినది.

3. పై పర్యటనకు సంభందించి, సదరు అధికారి దగ్గరి బంధువుల నుండి తప్ప ఏ విదేశీ ప్రభుత్వము నుండి కాని/ ప్రైవేటు సంస్థ నుంచి కాని ఎటువంటి ఆతిధ్యమును స్వీకరించరాదు.

4. పై సెలవు కాలము నందు, శ్రీ షంషేర్ సింగ్ రావత్, ఐఏఎస్ (1992), ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ వారు, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, వ్యవసాయం మరియు సహకార శాఖ పదవికి గాను అదనపు భాద్యతలను నిర్వహించెదరు మరియు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, రియల్ టైమ్ గవర్నెన్స్ వారు, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, (రియల్ టైమ్ గవర్నెన్స్) సాధారణ పరిపాలన శాఖా పదవికి గాను అదనపు భాద్యతలను నిర్వహించెదరు.

5. పై సెలవు నుండి తిరిగి వచ్చిన తరువాత, శ్రీ బుడితి రాజశేఖర్, ఐ.ఏ.ఎస్.(1992), వారిని మరల ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, వ్యవసాయం మరియు సహకార శాఖ గాను మరియు తదుపరి ఉత్తర్వులు జారీ అగు వరకు అదనపు బాద్యతలపై ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, (రియల్ టైమ్ గవర్నెన్స్) గా సాధారణ పరిపాలన శాఖా గాను నియమించడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారి ఆదేశములమేరకు మరియు వారి పేరు మీదుగా జారిచేయడమైనది)

ఎల్.వి. సుబ్రహ్మణ్యం

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ప్రతి:-

శ్రీ బుడితి. రాజశేఖర్, ఐ.ఏ.ఎస్.(1992), ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, వ్యవసాయం మరియు సహకార శాఖ వారికి.

(త్రిప్పి చూడుము)

ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ వారికి.

ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, రియల్ టైమ్ గవర్నెన్స్ వారికి.

చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.

<u>నకలు ప్రతి:</u>

ప్రధాన గణకుడు (A & E), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి / ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వారల వ్యక్తిగత కార్యదర్శులు

విడి ప్రతి / స్టాక్ ఫైల్.

// ఉత్తర్వులమేరకు జారి చేయడమైనది //

విభాగాధికారి (అతి గోపనీయ)